పెబ్బిలి

# హైమావతి కథలు



# పెబ్బిలి హైమావతి కథలు...

## PEBBILI HYMAVATHI'S SHORT STORIES

-----------------------------------


| | | |
|---|---|---|
| **రచయిత్రి** | : | **పెబ్బిలి హైమావతి** |
| **ప్రచురణ** | : | నవంబర్, 2010 |
| **కాపీరైట్స్** | : | © పెబ్బిలి హైమావతి |
| **వెల** | : | రూ. 100/-<br>(RupeesOne Hundred Only) |
| **ప్రతులకు** | : | **1**. పెబ్బిలి హైమావతి<br>9-9-127/1, శివాజీ పాలెం,<br>విశాఖపట్టణం-530017<br>(0891) 2719010,<br>మొబైల్ : 9440173840<br>**2.** ప్రముఖ పుస్తక విక్రయ కేంద్రాలు |
| **ముద్రణ** | : | సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్<br>విశాఖపట్టణం. : |


--------------------------------------------------------------


ఇందులోని కథానికలను పత్రికల్లో ప్రచురించిన ఆయా సంపాదకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

**విశాఖపట్టణం-**530017

**తేది :** 16-04-2010 **- పెబ్బిలి హైమావతి**

**జయంతి పాపారావు**
39-7-41/3,
మురళీనగర్,
విశాఖపట్టణం-530007
ఫోన్ : 0891-2557961

తేది : 16-04-2010

# 'నిర్మాణశీలత' ప్రాణవాయువుగా
# పెబ్బిలి హైమావతి కథానికలు...

మన కళ్ల ముందున్న సాహితీ మహా సముద్రాన్ని చూస్తే, ఏమనిపిస్తుంది? ఏ ఒక్క రచయితో లేదా ఏ కొద్దిమంది రచయితలో - వారు ఎంత గొప్ప రచయితలైనా - ఈ మహా సముద్రాన్ని సృష్టించలేరని అనుకోకుండా  ఉండలేం. ఎందరెందరో రచయితలు - వేలాదిమంది రచయితలు - నిరంతరం సాహిత్యాన్ని చినుకుల్లా కురుస్తూ, వర్షంలా వర్షిస్తూ, పాయలుగా ప్రవహింపజేస్తూ ఉండడం వల్ల, పాయలన్నీ మహా ప్రవాహమై, సాహితీ మహా సముద్రం సృష్టించబడుతూ వస్తోంది. సాహిత్యం సమాజ సృష్టి, సాహిత్యం సమిష్టి సృష్టి - అన్న సామాజిక సాహిత్య ఆలోచనా విధానంలోంచే గొప్ప సాహిత్యం సృష్టించబడుతుంది. ఆ విధంగా చూస్తే, పెబ్బిలి హైమావతి కలం నుంచి కురిసిన కథానికా చినుకులు కూడా ఆ మహా సముద్రంలో కలిసి మిలమిలమెరుసస్తూ ఎక్కడో అక్కడ దర్శనమిస్తాయని నమ్మకంగా చెప్పుకోగలం.

హైమావతి కథానికల్లో నిర్మాణశీలత - ఆశావహత - సహజత్వం - ప్రత్యేక లక్షణాలుగా ప్రవహిస్తాయి.

మానవుడు ఎన్ని తప్పులు చేస్తున్నా, వాటిని సరిదిద్దే వాడూ లేదా వాటిని నిర్మూలించి మంచిని నిలబెట్టే వాడూ, మంచిని పెంచేవాడూ, మానవుడే కాబట్టి మానవునిపట్ల అచంచల విశ్వాసం అనివార్యమౌతుంది.

మానవుని పట్ల విశ్వాసం పోతే, అది సమస్త విధ్వంసాలకూ దారితీస్తుంది. దీన్ని ఆశావహ నిర్మాణశీలతత్త్వమంటారు. ఇటువంటి సంక్లిష్టమైన సామాజిక తత్త్వాన్ని, ఈ రచయిత్రి పాత్రల్లో - సంఘటనల్లో - పాత్రల సంభాషణల్లో- పాత్రల ఆలోచనా విధానంలో - సహజంగా, సరళంగా, కథాత్మకంగా, కళాత్మకంగా చిత్రించారు. అదంత తేలికైన పనికాదు. నిజానికి, హైమావతికి ఎలా సాధ్యమైందన్న ప్రశ్న రాక తప్పదు. జీవితంలో సాధారణంగా జరిగే సంఘటనలూ - సందర్భాలూ - విశేషాలూ - ఆమె ఇతివృత్తాలుగా తీసుకున్నారు. జీవితంలో తరచుగా కలుసుకుని మాట్లాడే మనుషుల్నే పాత్రలుగా చిత్రించారు. జీవితంలో తనకు అతి దగ్గరగా 'తెలిసినతనం' లోంచే అంతా చిత్రించారు. అందువల్లే అంత కష్టమైన పనిని, అంత తేలిగ్గా, అంత సహజంగా చేయగలిగారు. దీని వెనుక, ఆమె లోని నిర్మాణశీల దృక్పథం, ఆశావహ దృక్పథం, సజీవ శక్తిలా, సజీవ సత్యంలా పనిచేశాయని స్పష్టమౌతుంది. ఉన్న మానవ సంబంధాలను ఉన్నతీకరించుకోడానికి పనికొచ్చే భావజాలం అంతటా ప్రవహిస్తూ ప్రకాశిస్తూ కనబడుతుంది. సంభాషణల్లో కథనాన్ని నడిపే రచనా నైపుణ్యం వల్ల ఈ కథానికలు ఆసక్తిగా చదివిస్తాయి. మనం తరచుగా కలుసుకుంటున్న స్నేహితులతో మనసు విప్పి మాట్లాడుకుంటున్నంత సహజంగా సంభాషణలు సాగాయి.

'        నిర్మాణశీలత'ను ప్రాణవాయువుగా పీల్చుకుంటూ, ఆశావహ దృక్పథంతో పాఠకులు భవిష్యత్తులోకి చూసేలా చేయడంలోనే ఈ కథానికలు విశిష్ట కథానికలుగా నిలిచిపోతాయని ధైర్యంగా చెప్పుకోగలుగుతాం.

ఆ విధంగా, ఏ విధంగా చూసినా, పాఠకుల ఆదరణాభిమానాలు పొందుతాయని ఆశిద్దాం.

- జయంతి పాపారావు

విశాఖపట్టణం - 530007

తేది : 16-04-2010

# కృతజ్ఞతలు

ఈ కథా సంకలనం వెలువడేందుకు సహాయ సహకారాలను అందించిన ప్రముఖ కథా రచయిత, విమర్శకులు, సాహితీవేత్త శ్రీ జయంతి పాపారావుగారికి నా హృదయపూర్వక గౌరవాభివందనలు తెలియజేసుకుంటున్నాను.

అలాగే ఈ సంకలనం అచ్చువేసేందుకు ప్రోత్సహించిన పెద్దలు ప్రముఖ కథా రచయిత శ్రీ కాళీపట్నం రామారావుగారికి, శ్రీ ముల్లంగి వెంకట రమణారెడ్డిగారికి నా కృతజ్ఞతలు.

నా రచనా వ్యాసంగానికి ఎల్లవేళలా ప్రోత్సహిస్తూ అడుగడుగున నాకు అండదండగా నిలిచిన నా భర్త శ్రీ పి.వి.సుబ్బారావుగారికి నా ప్రేమాభివందనములు.

ఎంతో శ్రద్ధతో, అభిమానంతో ఈ సంకలనాన్ని తీర్చిదిద్దిన సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అధినేతలు, మిత్రులు శ్రీ అశోక్ గారికి, వారి సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

విశాఖపట్టణం **పెబ్బిలి హైమావతి**

తేది: 01-09-2010

# పెబ్బిలి హైమావతి కథలు...


| వ.నం కథానికలు | పత్రిక పేరు | ప్రచురణ తేదీ |
|---|---|---|
| 01. ఎందాకా ఈ పరుగు? | ఆంధ్రభూమి మాస పత్రిక | మార్చి, 2001 |
| 02. ఇది కాదు ముగింపు | ప్రియదత్త వార పత్రిక | 05-06-2002 |
| 03. చేజారితే తిరిగి రానిది జీవితం! | ఆంధ్రభూమి వార పత్రిక | 05-06-2003 |
| 04. తప్పెవరిది? | ఆంధ్రభూమి మాస పత్రిక | డిసెంబర్,2003 |
| 05. సాలెగూడు | ఆంధ్రభూమి వార పత్రిక | 01-04-2004 |
| 06. ఆనాటి చెలిమి ఒక కళ | ఆంధ్రభూమి వార పత్రిక | 19-08-2004 |
| 07. తిలాపాపం తలా పిడికెడు | నవ్య వార పత్రిక | 02-02-2005 |
| 08. ప్రతిరాత్రి వసంతరాత్రి | అముద్రితం | ఫిబ్రవరి, 2005 |
| 09. ప్రేమ ఎంత మధురం | ఆంధ్రభూమి వార పత్రిక | 09-06-2005 |
| 10. తమాషా | ఆంధ్రభూమి మాస పత్రిక | జూన్, 2005 |
| 11. తంబోలా | అముద్రితం | మార్చి, 2006 |
| 12. తోడొకరుండిన... | అముద్రితం | మార్చి, 2007 |
| 13. అమ్మంటే... | కథాకేళి మాస పత్రిక | జనవరి, 2007 |
| 14. ఏ సిరులెందుకూ... ఏ సౌఖ్యములెందుకూ | ఆంధ్రభూమి వార పత్రిక | 09-08-2007 |
| 15. ఎంత ఎంత ఎడమైతే... అంత తీపి కలయికా | ఆంధ్రభూమి వార పత్రిక | 03-04-2008 |
| 16. హృదయములో అమృతముతో... | ఆంధ్రభూమి దిన పత్రిక | ఆగస్టు, 2008 |
| 17. కల నిజమైన వేళ | విజ్ఞాన సుధ మాస పత్రిక | ఆగస్టు, 2008 |
| 18. దేముడిచ్చిన వరం నూరేళ్ల జీవితం | ఆకాశవాణి, విశాఖ కేంద్రం ప్రసారం | జూన్, 2008 |
| 19. పేమించు... ప్రేమకై... | ఆంధ్రభూమి వార పత్రిక | 13-12-2009 |
| 20. ఆంధ్రభోజుడు | అముద్రితం | మార్చి, 2010 |
| 21. అమ్మా, నన్ను క్షమించవూ... | అముద్రితం | జనవరి, 1975 |

ఆంధ్రభూమి మాస పత్రిక ✳ మార్చి, 2001

"ఎందాకా ఈ పరుగు - మనిషికి డబ్బు జబ్బు అన్నిటికంటే పెద్ద జబ్బు. ఎందుకోసమో, ఎవరి కోసమో తెలియకుండానే పరుగులు తీయిస్తుంది."

# 1. ఎందాకా ఈ పరుగు?

"జానకీ, అన్నీ సర్దావా?" అనడిగారు ధర్మారావుగారు. ఇప్పటికది పదో సారి ఆయనలా భార్యను అడగడం... ఆయనకు అన్నీ పద్ధతిప్రకారం ఉండాలి. దేనికీ తడుముకోవడం ఇష్టం ఉండదు. అందుకే అలా చాదస్తంగా పదే, పదే అడుగుతూ ఉంటారు.

"సర్దాను మహాప్రభో, సర్దాను. అయినా ఏమిటండీ ఇది, చిన్నపిల్లాడిలా! మనమేమైనా దేశంగాని దేశం పోతున్నామా? మీ ప్రాణ స్నేహితుని ఇంటికేగా! మనకేదైనా అవసరం పడితే, నిముషంలో తెప్పిస్తారు శంకరం అన్నయ్య" అంది జానకమ్మ మందలింపుగా. "అవుననుకో. కానీ నాకదో తృప్తి. దేనికీ ఎవరి మీదా ఆధారపడకూడదు. అలా అలవాటయిపోయింది మొదటి నుండీ."

"తెలుసులెండి. అందుకేగా! ముసలితనంలో మనకండగా ఉండాలని... బాబుని అమెరికా వెళ్లవద్దని నేనెంత చెప్పినా వాడు వినలేదు సరే, మీరేమో.. ఉండాలని వాడికి అనిపించాలి గాని మనం ప్రాధేయపడటం ఏమిటి? లోకంలో ఎందరు పిల్లలు తల్లిదండ్రులను అంటిపెట్టుకుని ఉంటున్నారు? వెళ్లనీ... వాడిని ప్రయోజకుడ్ని చేయడం వరకే మన బాధ్యత... ఆపై ఉండాలా, వెళ్లాలా అనేది వాడిష్టం అంటూ వాడ్ని పంపించేశారు" - జానకమ్మ బాధగా అంది.

"మళ్లీ మొదలుపెట్టావా? అది తప్ప వేరే టాపిక్ ఉండదా, నీకు మాట్లాడేందుకు? మనం నాలుగు రోజులు తిరిగిరావాలని ఈ ట్రిప్ పెట్టుకున్నాం.

ఇంకా బయలుదేరకముందే మొదలుపెట్టావు సాధింపు! ఇదిగో జానకీ, ఇదే చెప్తున్నాను! ఈ టాపిక్ మళ్లీ ఎత్తనని మాటిస్తేనే బయలుదేరేది. లేకుంటే లేదు" - అంటూ వచ్చి కుర్చీలో కూర్చుండిపోయారు ధర్మారావుగారు.

పైకి అలా గంభీరంగా మాట్లాడినా, కొడుకు తమని వదిలి విదేశాలకు వెళ్లిపోయాడనే బాధ ఆయనని అనుక్షణం వెంటాడుతూనే ఉంది. ముద్దులు మూటగట్టే మనవలతో ఆడుకుంటూ శేషజీవితం గడిపేయాలని ఎన్నో కలలుగన్న ధర్మారావుగారికి డాలర్ల మోజుతో కొడుకు పరుగులు తీయడం తీరని ఆశాభంగం కలిగించింది.

"ఇప్పుడు నేనేమన్నానని మీకంత కోపం? ఏ ఇల్లు చూసినా పిల్లాపాపలతో కళకళలాడుతోంది. కొడుకూ, కోడలూ, పిల్లలతో కళకళలాడుతూంటే ఎంత బాగుంటుంది. మనకేం తక్కువని? వాడికొచ్చే పదివేలతో, మీకొచ్చే పెన్షన్‌తో ఎంత హాయిగా గడిచేది? ఏ ఇంట్లో పెళ్లయినా, పేరంటమయినా వెళ్లాలంటే ఎంత దిగులుగా ఉంటుందో తెలుసా? కోడలు ఉంటే మనమూ అన్నీ చేసుకునే వారం కామా? పండక్కీ పబ్బాలకీ ఈ ఇంట్లో బిక్కు బిక్కుమంటూ ఉండలేక ఇలా ఆ ఇంటికీ, ఈ ఇంటికీ తిరుగుతున్నాం" అంది జానకమ్మ కొంగుతో కన్నీళ్లు అద్దుకుంటూ...

"నన్నేం చేయమంటావు జానకీ! నేనాపితే వాడు ఆగివుండే వాడని నీ ఆలోచన! కానీ వాడు ఆగడు జానకీ! మనిషికి డబ్బు జబ్బు అన్నింటి కంటే పెద్ద జబ్బు" ఎంత సంపాదించినా, ఇంకా సంపాదించాలి, ఎంతో సంపాదించాలి అనే యావ మనిషిని పరుగులు తీయిస్తుంది. ఎందుకోసమో, ఎవరి కోసమో తెలియదు ఆ మృగతృష్ణ. ఇక్కడ మనం అనుభవిస్తున్న సుఖం కూడా వాళ్లు అనుభవించలేరు. కేవలం డాలర్లు సంపాదించే యంత్రాల్లా మారిపోయి సుఖంగా జీవించాల్సిన కాలమంతా ఈ పరుగు పందేనికే వెచ్చిస్తున్నారు. అంతా అయిపోయాక, తాము కోల్పోయిందేమిటో అర్థమయ్యాక.. అప్పుడు పశ్చాత్తాపం చెందుతారు. కాని ఏం లాభం? సంపాదించిన డాలర్లు చూసుకు మురిసిపోవడమే తప్ప అనుభవించేందుకు జీవితం మిగలదు. ఏదైనా బాధపడితేగాని బోధపడదంటారు. అందుకే ఉన్న ఈ నాలుగు రోజులూ మనమైనా

ఎక్కడికక్కడ సరిపెట్టుకుని బ్రతుకుదాం! లేనిదాని గూర్చి ఆలోచిస్తూ... ఉన్న ఈ కాస్త మనశ్శాంతినీ ఎందుకు దూరం చేసుకోవాలి? బ్రతకగలిగినన్నాళ్లూ బ్రతుకుదాం. ఆపైన బ్రతకలేకపోతే ఇద్దరం ఒకేసారే చచ్చిపోదాం... ఒకరికోసం ఒకరు ఏడవకుండా!" అంటూ పై పంచతో కళ్లు ఒత్తుకున్నారు ధర్మారావుగారు.

భర్త నా స్థితిలో చూసేసరికి మనసు ద్రవించిపోయింది జానకమ్మకు. "సారీ అండీ! అనవసరంగా మీ మనసు నొప్పించాను." అంటూ వచ్చి భర్త భుజం మీద తలవాల్చింది. "పిచ్చి జానకీ, అదేం లేదు గానీ, కాస్త కాఫీ కలిపి తీసుకురా, ఇద్దరం తాగుదాం!" అన్నారు ధర్మారావుగారు వాతావరణాన్ని తేలిక పరిచేందుకు.

✳✳✳

"రండి అన్నయ్యా, రండి! ఏం వదినా బాగున్నావా? ఇన్నాళ్లకు మామీద దయకలిగిందన్న మాట?" అంటూ ఆప్యాయంగా జానకినీ, ధర్మారావుగారినీ సాదరంగా ఆహ్వానించింది విశాలాక్షి.

"బావున్నాం వదినా! మీరు బాగున్నారా? ఎప్పటికప్పుడు వద్దాం, అనుకుంటూనే ఇలా సంవత్సరాలు గడిపేశాం. ఇదిగో, ఇప్పటికి తీరింది" అంటూ జానకమ్మ, విశాలాక్షిని అనుసరించింది.

అలికిడి విని శంకరంగారు బయటకొచ్చారు. ధర్మారావుని చూస్తూనే, "ఏరా ధర్మా! బాగున్నావా." అంటూ మిత్రుడ్ని చుట్టేశారు. "ఏరా, వస్తున్నానని ఓ ఉత్తరం ముక్క వ్రాయగూడదురా, స్టేషన్‌కి బండి పంపేవాడ్ని!" అన్నారు నొచ్చుకుంటూ.

"ఏం లేదురా, నిన్ను సర్‌ప్రైజు చేద్దామని ఇలా చేశాను" అన్నారు ధర్మారావుగారు తేలిగ్గా నవ్వేస్తూ.

"నువ్వేం మారలేదురా ధర్మా! కాలేజీ రోజుల నాటికీ, ఇప్పటికీను. అదే నేచర్. అదే మెంటాలిటీ... సో గ్రేట్!" అన్నారు శంకరంగారు ఎడ్మైరింగ్‌గా మిత్రుడి వైపు చూస్తూ.

మిత్రులిద్దరూ హాల్లో ఒకేసోఫాలో కూర్చుని చిన్న పిల్లల్లా కబుర్లాడుకుంటూ గతంలోని మధురానుభూతులను నెమరు వేసుకోసాగారు.

ఇంతలో విశాలాక్షి నలుగురికీ కాఫీలు తీసుకువచ్చింది.

"మీలో మీరు సంబరపడిపోవడమేనా.. కాస్త మాక్కూడా పంచుతారా,

ఆ ఆనందాన్ని" అంది కాఫీలు టీపాయి మీద పెడుతూ.

"ఏం విశాలా! ఉత్త కాఫీలేనా? తినడానికేమయినా చేయకపోయావా?" అనడిగారు శంకరంగారు.

"నేనే వద్దన్నా నన్నయ్యా! తినేందుకు చాలానే ఉన్నాయి బాస్కెట్‌లో తీరిగ్గా చూసుకోవచ్చు. మీతో సరదాగా ఓ వారం రోజులు ఉందామని వచ్చాము. ఉన్నటైమంతా వదిన వంటింట్లో గడిపేస్తే.. ఇంకేం సరదా మిగులుతుంది?" అంది జానకి.

"ఓ, ఫెంటాస్టిక్! నేనే అందామనుకున్నాను. ఓ వారం, పదిరోజులైనా వుండందే ఇక్కడి నుండి వెళ్లనివ్వనని. కానీ సమయానికి పిల్లలే లేకుండా పోయారు. వినోద్, శ్యామలా ఎల్.టి.సి. మీద ఢిల్లీ, కాశ్మీర్ చూసొస్తాం అని వెళ్లారు. మమ్మల్ని రమ్మని చాలా ఫోర్సు చేశారు. వాళ్లకి ఫ్రీగా ఉండదని మేమే వెళ్లలేదు. అవునూ, రఘురాం ఏం చేస్తున్నాడురా?" అనడిగారు శంకరంగారు.

అంతవరకూ ఉత్సాహంతో కబుర్లు చెబుతున్న ధర్మారావు, జానకిల ముఖాలు కాంతి విహీనాలయ్యాయి.

"అదేంట్రా, అలా అయిపోయావు?" అనడిగారు శంకరంగారు ధర్మారావుగారి భుజం పట్టుకుని ఆదుర్దాగా.

"ఏం లేదురా! రఘు స్టేట్స్ వెళ్లాడురా!" అన్నారు భారంగా.

"వెళ్తే సంతోషించాలిగాని, ఇలా డల్ అయిపోయావేంట్రా? ఏ తల్లిదండ్రులకైనా కావలసింది పిల్లల అభివృద్ధే కదరా?"

"కాదని ఎవరన్నారురా? కాకపోతే ఎన్నో ఆశలు పెట్టుకొని వాళ్లని చదివించాము. పెంచాము. చివరికి వాళ్లు మనకళ్లముందు లేకుండా ఎక్కడో అందరాని దూరంలో ఉండటం ఎంత బాధో అనుభవిస్తేగానీ తెలియదురా!" అన్నారు ధర్మారావుగారు బాధగా.

"ఎందుకురా బాధ? దర్జాగా కాలుమీద కాలు వేసుకొని కొడుకు సంపాదన అనుభవించక?" అన్నారు శంకరంగారు తేలిగ్గా కొట్టిపారేస్తూ.

"వాడు ఇక్కడ ఉండి సంపాదిస్తే మాత్రం లోటేమిట్రా? నా పెన్షనూ, వాడి జీతం మాకు ఎక్కీ, తొక్కీ కాదా? వాడెన్ని వేల డాలర్లు సంపాదించినా,

తినేది పిడికెడు అన్నమేగా? వాడు పంపే డాలర్లు మమ్మల్ని అమ్మా-నాన్నా, తాతయ్యా-నానమ్మా అని పిలుస్తాయా? దుర్భరమైన మా ఈ ఒంటరితనాన్ని పోగొడ్తాయా?'' అన్నారు ధర్మారావుగారు ఉద్రేకంగా, గుండెల మీద చేత్తోరాసుకుంటూ.

భర్త ఉద్రేకం చూసి ఆందోళనగా లేచింది, జానకి. తనతో ఏ బాధ లేనట్లు నిర్వికారంగా వుండే భర్తలో మొదటిసారిగా ఇంతటి బాధనూ, వ్యధనూ చూసింది జానకి.

"ఏమిటండీ, ఇదీ! ఇంతలా ఉద్రేకపడటం మంచిది గాదు" అంటూ గ్లాసులోకి నీళ్లు వంచి ఇచ్చింది జానకి. మెల్లగా ఆ నీళ్లు తీసుకుని త్రాగేసి గ్లాసు ప్రక్కన పెట్టారు ధర్మారావుగారు. శంకరంగారు మిత్రుడి చెయ్యి చేతిలోకి తీసుకుని ''సారీ రా! నువ్వు ఇంతలా హర్ట్ అవుతావనుకోలేదు'' అన్నారు నొచ్చుకుంటూన్నట్లుగా.

"దాందేముందిరా! లోకసహజంగా అన్నావు నువ్వు. నా బాధ పంచుకునే వాళ్లెవరు నీకంటే? అందుకే అలా బయటపడిపోయాను." అన్నారు చిన్నగా నవ్వుతూ.

"నీ ఆరోగ్యం కూడా ఏమీ బావున్నట్లు లేదు. నేను గమనించలేదు. గాని, చాలా చిక్కిపోయావురా?" అన్నారు శంకరంగారు ఆప్యాయంగా మిత్రుడి వైపు చూస్తూ.

***

వారం రోజులు ఎలా గడిచిపోయాయో తెలియలేదు నల్గురికీ. విడిపోయే ఘడియ దగ్గరపడిన కొద్దీ అందరి మనసులూ భారం అయిపోయాయి.

"పోనీ, ఓ పని చెయ్యరాదుట్రా? ఈ వారం రోజుల్లో నీ ఆరోగ్యం కాస్త కుదుట పడ్డట్టుంది. నువ్వూ చెల్లాయీ ఇక్కడే వుండకూడదట్రా. అందరం హాయిగా కలిసి ఉండవచ్చు - ఏ చీకూ చింతా లేకుండా. నీ ఒంటరితనం కూడా పోతుంది" అన్నారు శంకరంగారు.

"అంత మాటన్నావు. అదే పదివేలు. తీపి రుచి తెలియాలంటే చేదు కూడా

తినాలిరా. అంతా తీపే అయితే దాని విలువ తెలియదు. మనసు పుట్టినపుడు, మళ్ళీ వస్తాము. వినోద్‌వాళ్ళూ వచ్చాక మీరు కూడా రండి మా ఇంటికి. జస్ట్ ఫర్ ఛేంజ్! ఏమ్మా, విశాలా వస్తారా?" అనడిగారు ధర్మారావుగారు.

"అదేమిట్రా, ముందు హోం డిపార్టుమెంటు ముద్ర వేయించుకుంటే ఇంక తిరుగుండదనా, విశాల నడుగుతున్నావు?"అన్నారు శంకరంగారు ఛలోక్తిగా.

"ఇద్దరికిద్దరూ తగినవాళ్లే. మేం కాదంటే ఆగేదీ, అవునంటే కలిసేదీనా మీ స్నేహం? ఈ పైమాటలెందుగ్గానీ, వస్తామని అంటే మీ సొమ్మేం పోతుందేం?" అంది విశాలాక్షి భర్తవైపు చూసి నవ్వుతూ.

"సరి, సరి! మీరంతా ఏకమయిపోయి నన్ను ఏకాకిని చేయకండి. ఓ.కే! వస్తున్నాంరా, కాసుకో!" అన్నారు నాటకీయంగా శంకరంగారు.

మిత్రుని నవ్వుతో శృతి కలిపిన ధర్మారావుగారు హఠాత్తుగా గుండె పట్టుకుని నిలుచున్న పాటునే కుప్పకూలిపోయారు. ఆదుర్దాగా మిత్రుడి మీదకు వంగిన శంకరంగారు షాక్ తిన్నట్లయిపోయారు. "ఒరే ధర్మా" అంటూ గావుకేక పెట్టారు.

నివ్వెరపోయిన జానకి భర్త మీద వాలి ముఖాన్ని చేతుల్లోకి తీసుకుంది. నిర్జీవమైన భర్త మొహం తాకగానే షాక్ తిన్నట్లయిపోయింది. పిచ్చిగా భర్తను కుదిపేస్తూ "ఎంత పని చేశారండీ!" అంటూ హృదయ విదారకంగా విలపించసాగింది. జరిగిందేమిటో వెంటనే అర్థం చేసుకోలేకపోయిన విశాలాక్షి కొంతసేపు స్తబ్దుగా ఉండిపోయింది. తేరుకున్న తర్వాత పసిపిల్లలా ఏడుస్తున్న జానకిని ఒడిలోనికి తీసుకుంది.

ఎంతో సరదాగా ప్రారంభమైన ప్రయాణం ఇంత విషాదభరితంగా ముగుస్తుందని ఎవరూ ఊహించలేదు.

"అమ్మా, జానకీ!" అన్నారు శంకరంగారు ఒణుకుతున్న కంఠంతో జానకి తలమీద చేయివేసి.

"అన్నయ్యా, చూశారా! మీ బావగారెంత పని చేశారో? నాకెంత అన్యాయం చేశారో?" అంది చేతులతో నెత్తి బాదుకుంటూ.

"నువ్వలా బెంబేలెత్తిపోకమ్మా, రఘూకి ఫోను చేస్తాను, నెంబరుందా, నీ దగ్గర" అనడిగారు శంకరంగారు. "ఆయన డైరీలో ఆఫీసునంబరూ,

ఇంటినంబరూ రెండు వుంటాయన్నయ్యా. ఆ పెట్టెలో ఉంటుంది చూడండి," అంది జానకి.

క్షణాల్లో వీధి, వీధంతా మూగేసింది. చూద్దామని వచ్చి ఇక్కడే ప్రాణాలు వదిలేశారట! వీళ్లది ఎంత గొప్ప స్నేహమో! ఎంత అదృష్టవంతుడు. ఏ బాధా లేకుండా అనాయాస మరణం! ఆ ఏమదృష్టం, కన్న బిడ్డ చేతుల్లో కన్నుమూయాల్సినవారు! ఇలాచూడవచ్చిన వారంతా తమలోతాము చెప్పుకోసాగారు. ఎక్కడ పుట్టాడో, ఎక్కడ పెరిగాడో మహానుభావుడు. ఇక్కడ రాసిపెట్టి ఉంది ఈయన చావు. అందుకే వెతుక్కుంటూ వచ్చాడు అన్నారెవరో.

అందరి మాటలూ వింటున్న జానకి దు:ఖం ఇంకా ఉధృతమైంది వరద గోదారిలా. కాలం గడుస్తోంది. "కొడుకొచ్చేదాకా ఉంచుతారా? ఇక్కడే అంత్యక్రియలు చేస్తారా?" అని అడుగుతున్నారెవరో అప్పుడు స్ఫురించింది, జానకికి. తమ ఊరు వెళ్లాలని, అన్ని కార్యక్రమాలు అక్కడే జరగాలని.

రఘూకి ఫోను చేసేందుకు వెళ్తున్న శంకరంగారిని పిలిచింది జానకి. "అన్నయ్యా! వస్తూ.. ఒక టాక్సీ మాట్లాడుకురండి" అంది.

"అదేవిటమ్మా! వాడు నాకు పరాయివాడా?" అన్నారు శంకరంగారు దెబ్బతిన్నట్లుగా చూస్తూ..

"అదేం లేదన్నయ్యా! అది ఆయన పుట్టిపెరిగిన ఊరు. అక్కడే అన్నీ జరిపించేస్తే ఆయన ఆత్మకు శాంతి కలుగుతుంది" అంది. భర్త భౌతిక కాయంవైపు చూస్తూ రెండు క్షణాలు జవాబు చెప్పలేనట్లుగా ఉండిపోయి. "సరేనమ్మా. నీ ఇష్టం!" అంటూ వెళ్లారక్కడ నుండి శంకరంగారు.

***

నవ్వుతూ, హాయిగా ఈ ఊరు చేరిన తను పుట్టెడు విషాదాన్ని మూటగట్టుకొని వెళ్తోందిక్కడి నుండి అనుకుంది జానకి శూన్యంలోకి చూస్తూ.

ఫోన్ చేసి వస్తూ టాక్సీ మాట్లాడుకొని వచ్చారు శంకరంగారు. భర్త తలని తన ఒడిలో పెట్టుకుని వెనుక సీట్లో కూర్చుంది జానకి. ముందు సీట్లో డ్రైవర్ ప్రక్కగా శంకరంగారు, ఆయన పక్కన విశాలాక్షి కూర్చున్నారు. ఊరు ఊరంతా కదిలివచ్చి కన్నీటితో వీడ్కోలు చెప్పారు శంకరంగారి ప్రాణమిత్రుడు ధర్మారావుగార్కి.

కారు ఊరు దాటాక "అన్నయ్యా, రఘు దొరికాడా ఫోనులో? ఏమన్నాడు?" అనడిగింది జానకి ఆదుర్దాగా.

అప్పటికే రెండు మూడు సార్లు అడిగినా ఏదో ఒక విధంగా జవాబు చెప్పకుండా తప్పించుకున్నారు శంకరంగారు. ఇక తప్పించుకోలేక "దొరికాడమ్మా!" అన్నాడు పొడిగా.

"ఏమన్నాడన్నయ్యా! బయలుదేరుతున్నాడా?" అనడిగింది ఆత్రంగా.

"ఎదగాలి. బాగా సంపాదించాలి అని ఆశ ఉండడంలో తప్పులేదు గాని ఆ ఆశ బంధాలనూ, అనుబంధాలనూ, ఆత్మీయతలనూ కాదనే స్థాయికి చేరడం నిజంగా క్షమించరాని నేరం. మనిషి తయారుచేసిన డబ్బే ఈరోజు మనిషిని శాసించే స్థాయికి చేరుకుంది. మనుషులను పూర్తిగా మెటీరియలిస్టులుగా మార్చేసింది. సెంటిమెంటు, ఆత్మీయతలకుస్థానం లేకుండా చేస్తోంది. జన్మనిచ్చిన తండ్రి మరణవార్తకు కూడా చలించని తనయుడు! ధర్మా, నువ్వెంత దురదృష్టవంతుడివిరా! నువ్వంటూంటే ఏమిటో అనుకున్నాను నీకొడుకు గురించి." శంకరంగారి ఆలోచనలు చెదరగొడుతూ.

"చెప్పన్నయ్యా! రఘు ఏమన్నాడు?" అంది జానకి ఆరాటంగా.

"ప్రస్తుతం రావడానికి కుదరదటమ్మా. వీలు చూసుకుని వస్తానన్నాడు!" చెప్పారు శంకరంగారు. రఘు అన్న మాటలు చెప్తే ఆ కన్న తల్లి గుండెలు బద్దలవుతాయని.

"ఇప్పుడు కూడా రాడా? ఇంకెప్పుడు వస్తాడు? కన్న తండ్రిని కడసారి చూడ్డానికి కూడా రాలేడా? ఈ దు:ఖంలో నా బాధను పంచుకునేందుకు రాడా? అయ్యో, నన్నెంత దిక్కుమాలినదాన్ని చేసిపోయారండీ! బ్రతికితే ఇద్దరం కలిసి బ్రతుకుదాం, ఛస్తే ఇద్దరం కలిసి ఛద్దాం అన్నారు. నన్నెందుకిలా ఒంటరిని చేశారండీ!

మన రఘు, మన కలలపంట.. వీలు చూసుకుని వస్తాడటండీ, వీలు చూసుకుని..'' గుండెలు వగిలేలా ఏడుస్తున్న జానకిని ఓదార్చేందుకుశంకరంగార్కిగాని, విశాలాక్షికిగాని మాటలుదొరకలేదు.

తండ్రి మరణవార్త విన్న వెంటనే కొద్ది బాధ ధ్వనించినా, ఇండియా వస్తే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Pebbili+Hymavathi+Kathalu**

* * *